క్లుప్తంగా

ఉన్నతంగా ఎదగాలి



వనపర్తి టౌన్: విద్యార్థులు ఊహల్లో కాకుండా నిజ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని, కలల కనడమే కాకుండా వాటిని సాధించేందుకు కృషి చేయాలని పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ అన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సిద్దార్థ డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జీవిత అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ



ఖిల్లాఘనపురం: మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు శనివారం లైబ్రరీ పుస్తకాలు పంపిణీ చేశారు. సమగ్ర శిక్షణ అభియాన్ వనపర్తి నుంచి ఎమ్మార్సీకి వచ్చిన పుస్తకాలను మండలంలోని 11 పాఠశాలలకు పంపిణీ చేసినట్లు ఎంఈఓ కార్యాలయం నిర్వాహకులు అర్జున్ తెలిపారు. ఒక్కో పాఠశాలకు విద్యార్థుల సంఖ్యను బట్టి 71 నుంచి 261 పుస్తకాలను అందించామన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు



పాన్‌గల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే) ద్వారా శనివారం రక్త పరీక్షలు నిర్వహించినట్లు ఆర్‌బీఎస్‌కే డాక్టర్ హరీష్ తెలిపారు. పరీక్షలు నిర్వహించి రక్తహీనత ఉన్న విద్యార్థులకు అవసరమైన ఐరన్ ఫోలిక్ మాత్రలను పంపిణీ చేశామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్, సతీష్, నరసమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పనుల పరిశీలన



వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలోని 32వ వార్డు నాగరాజు ఆస్పత్రి చౌరస్తాలో మిషన్ భగీరథ పైప్‌ల లీకేజీల కారణంగా కట్టింగ్ చేసిన రోడ్డును శనివారం వార్డు కౌన్సిలర్ నాగన్న యాదవ్ వేయించారు. ఈ మేరకు సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. సమస్యను ఏఈ, డీఈల దృష్టికి తీసుకెళ్లగా త్వరగా స్పందించి మరమ్మతు చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

వాసవీ సేవా సమితి రాష్ట్ర సభ్యురాలిగా డాక్టర్ దివ్య



పెబ్బేరు రూరల్: శ్రీవాసవి సమితి మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా డాక్టర్ దివ్య నియమించినట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్‌శెట్టి తెలిపారు. సేవా గుణం కలిగిన దివ్య మూడేళ్లుగా పేదవారికి ఎలాంటి ఫీజు తీసుకోకుండా వైద్య సేవలు అందిస్తూ తన వృత్తిలో కూడా సేవాభావాన్ని చాటుతున్నారని కొనియాడారు. గతంలో సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన అనే సేవా కార్యక్రమాల్లో ఆమె సహాయ సహకారాలు అందించడంతో పాటు రానున్న రోజుల్లో సమాజ సేవలో కీలకంగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆర్థికసాయం అందజేత



పెబ్బేరు రూరల్: కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పెబ్బేరు మండలంలోని చెలిమిళ్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సంధ్యకు మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ ఆర్థికసాయం అందజేశారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్ తరఫున కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో రాములు, వల్లపురెడ్డి, దిలీప్‌రెడ్డి, వడ్డె రమేష్, కటికె నరేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

పాన్‌గల్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు సలోమి, శ్రీవాణి, సుమ అన్నారు. శనివారం మండలంలోని చింతకుంట ఉన్నత పాఠశాలలో బాలికలకు మహిళ, శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధం, బాలకార్మిక నిర్మూలన, బాలికల విద్య, మహిళా సాధికారికతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంలో వివాహాలు చేయడం వలన కలిగే నష్టాలు, బాల్య వివాహ నిషేధ చట్టం 2006, బాలల హక్కులు, లైంగిక వేధింపులు, మహిళ సాధికరత చట్టాల గురించి టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిరోధంలో ప్రతి ఒక్కరూ తమ తోడ్పాటు అందించాలని, విద్యార్థులు గ్రామాల్లో అవగాహన కల్పించి ప్రజలల్లో చైతన్యం కలిగించాలన్నారు. సమావేశంలో పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చింతకుంట ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న మహిళ శిశు సంక్షేమశాఖ ప్రతినిధులు

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మదనాపురం: మండలంలోని అజ్జకొల్లు హైస్కూల్‌లో చైల్డ్ లైన్ 1098 గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ అవుట్ రీచ్ జీవిత మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అమ్మాయిలు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. లవ్ అండ్ అట్రాక్షన్‌పై అవగాహన కలిగి ఆకర్షణకు గురికాకుండా ప్రేమ మోజులో జీవితాలను నాశనం చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. బాల్యవివాహాలను చేసినట్లయితే 2006 ప్రకారం జైలు శిక్ష, జరిమానా, అమ్మాయిలపై లైంగిక దాడి చేసినట్లయితే 2012 యాక్టు ప్రకారం పోక్సో ఆక్ట్ ప్రకారం జైలు శిక్ష ఉంటుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ కేస్ వర్కర్ రవిరాజు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అజ్జకొల్లులో అవగాహన కల్పిస్తున్న జీవిత

'విద్య, వైద్యం నిర్లక్ష్యానికి గురైంది'

కొత్తకోట: గడిచిన పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో దేవరకద్ర నియోజవర్గంలో విద్య, వైద్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ప్రశాంత్ ఆరోపించారు. శనివారం కొత్తకోటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు బీచుపల్లియాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా దేవరకద్రలో 100పడకల ఆస్పత్రి, కొత్తకోటలో 50పడకల ఆస్పత్రికి అనుమతులు ఇవ్వాలని సంబంధిత శాఖ మంత్రిని కోరారని, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎమ్మెల్యేకు దేవరకద్ర నియోజబర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు. ఎన్నికల కోడ్ వస్తుందని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నామమాత్రంగా శిలాఫలకాలు వేసి గొప్పలు చెప్పుకున్నారే తప్ప చేసిందేమిలేదన్నారు. అభివృద్ధి అంటే శిలాఫలకాలు వేయడం కాదని, పనులు చేసి చూపించడం అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎన్ని కేసులు పెట్టినా ప్రజల మధ్యన ఉన్న జీఎమ్మార్‌ను విమర్శించే స్థాయి కొత్తకోట బీఆర్‌ఎస్ నాయకులకు లేదని మండిపడ్డారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నెరవేర్చుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ధన్వాడ బాలస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, మేస్త్రీ శ్రీను, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, శ్యామ్, దిలీప్‌రెడ్డి, అంజన్నయాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పి.ప్రశాంత్

ఎస్‌ఐకి సన్మానం

కొత్తకోట రూరల్: పెద్దమందడి ఎస్‌ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శివకుమార్‌ను ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. మండలంలో శాంతిభద్రల పరిరక్షణలో సహకరించాలని, ఎలాంటి సమస్యనైనా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎస్‌ఐ అన్నారు. శాంతిభద్రతల విషయంలో తామంతా అండగా ఉంటామన్నారు. ఎస్‌ఐని సన్మానించిన వారిలో రాధాకృష్ణ, గోపాల్ నాయక్, కిషన్‌నాయక్, కంధర్‌నాయక్, భాష నాయక్, తావుర్యానాయక్, రాజునాయక్ ఉన్నారు.

'హరితహారానికి' మంటలు

పాన్‌గల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రూ.కోట్లు వెచ్చించి ప్రారంభించిన హరితహారం కార్యక్రమం మంటల్లో కాలిపోతుంది. మండలంలోని బండపల్లి స్టేజీ సమీపంలో ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన ఉన్న హరితహారంలో పెంచిన చెట్లకు మంటలు అంటుకొని పూర్తి కాలిపోతున్నాయి. రోడ్డు పక్కన ఉన్న హరితహారం చెట్లకు పక్కనే ఉన్న పంట పొలాల్లోని వరి కొయ్యలకు రైతులు నిప్పు పెట్టడంతో ఆ మంటలు అలానే వ్యాపించి పక్కనే ఉన్న హరితహారం చెట్లకు అంటుకుంటున్నాయి. రోడ్డు రైతులు వరి కొయ్యలు, చెత్తను అంటించే సమయంలో మంటలు పక్కనే ఉన్న హరితహారం చెట్లకు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పిస్తే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవని, పెరిగిన చెట్లకు నష్టం వాటిల్లిదని పలువురు అభిప్రాయపడుతున్నారు.



కాలిపోయిన హరితహారం చెట్లు

ప్రధాని మోదీతోనే అభివృద్ధి సాధ్యం



గుమ్మడంలో..

వనపర్తి టౌన్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాము తెలిపారు. ఈ మేరకు శనివారం గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని 6, 26 వార్డుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ నుంచి బంగారు శృతిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చిత్తారి ప్రభాకర్ రాఘవేందర్, విజయ్‌కుమార్, రాయన్నసాగర్, శివ, అరవవింద్ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న బీజేపీ నాయకులు

పెబ్బేరు రూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు వివరించాలని వనపర్తి నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. చలో అభియాన్‌లో భాగంగా పల్లెకు పోదాం కార్యక్రమంలో ఆయన శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో మండలంలోని గుమ్మడంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ప్రకాష్‌శెట్టి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

పాన్‌గల్: విద్యార్థులు, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ రెగ్యులర్‌గా పాఠశాలకు హాజరుకావాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని వెంగళాయిపల్లి, కేతేపల్లి భగత్‌సింగ్ నగర్ ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం, విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారి సామర్థ్యాలను పెంచేలా బోధన చేయాల ఉపాధ్యాయులను ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం నాణ్యతగా అందించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు వెంకటేష్ యాదవ్, వెంకటేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నిల్వ నీటితోనే రోగాలు

నిల్వ నీటితోనే రోగాలు సంభవిస్తాయని, వారానికి ఒకసారి నిల్వనీటిని పారబోసి నూతన నీటిని పట్టుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంఈఓ, కేతేపల్లి జీపీ ప్రత్యేక అధికారి లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శనివారం గ్రామంలో పర్యటించి పరిసరాలను పరిశీలించారు. ఇష్టానుసారంగా చెత్తను పారవేయకుండా చెత్త ట్రాక్టర్ వచ్చిన సమయంలో ట్రాక్టర్‌లోనే వేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిత, సిబ్బంది పాల్గొన్నారు.



వెంగళాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్న ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

ఖిల్లాఘనపురం: మండలంలోని సోళీపురం గౌతమి విద్యాలయంలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు హర్షకుమార్‌రెడ్డి కలెక్టర్‌గా, రక్షిత డీఈఓగా, రేహన్ ఎంఈఓగా, దినేష్ హెచ్‌ఎంగా వ్యవహరించగా.. మరో 39 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ బోధన చేసిన ఐశ్వర్య ప్రథమ బహుమతి గెలుపొందగా, లోకేష్ ద్వితీయ బహుమతి సాధించాడని పాఠశాల హెచ్‌ఎం నాగేశయ్య తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, లావణ్య, సుల్తానా బేగం, నర్మద, భాగ్యమ్మ, అర్షియా నాహెద్, సుమలత, ఆసియా బేగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గోవర్ధనగిరి పాఠశాలలో..

వీపనగండ్ల: మండలంలోని గోవర్ధనగిరి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు శనివారం స్వయం పాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థి ఉపాధ్యాయులకు పలువురు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, అనురాధ, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని లిటిల్‌స్కాలర్ గ్రామర్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు నైపుణ్యాలు ప్రదర్శించి, తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కలెక్టర్‌గా తేజశ్విని, డీఈఓగా మనోహర్, ప్రిన్సిపాల్‌గా లిఖిత్, హెచ్‌ఎం ఆస్పియా వ్యవహరించారు. కరస్పాండెంట్ ప్రభావతి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, క్రమశిక్షణతో కూడిన విద్య జీవితాన్ని ముందుకు తీసుకుపోతుందని తెలిపారు. కార్యక్రమంలో గిరీశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులోని పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



గోవర్ధనగిరి ప్రాథమిక పాఠశాలలో..



సోళీపురంలో..

పాలీసెట్‌పై అవగాహన

మదనాపురం: మండలంలోని దుప్పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, పెబ్బేర్ అధ్యాపక బృందం గంధం రంగస్వామి, దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో పాలీసెట్–2024 ఎంట్రెన్స్ పరీక్ష గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు పాలీసెట్ ఎంట్రెన్స్ పరీక్ష విధానం, వివిధ పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న కోర్సుల వివరాలు, భవిష్యత్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

కొత్తకోట రూరల్: మండలంలోని అమడబాకులలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సత్యసాయి సేవాసమితి సభ్యులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అవసరం ఉన్నవారికి అద్దాలు ఇవ్వడంతో పాటు ఆపరేషన్ కూడా ఉచితంగా చేస్తామని తెలిపారు. వివరాలకు 97011 02226, 90522 01945 నంబర్లను సంప్రదించాలన్నారు.

'అసత్యాలు ప్రచారం చేయొద్దు'

మదనాపురం: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అభాసుపాలు చేసే విధంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారని జెడ్పీటీసీ కృష్ణయ్యయాదవ్, ఎంపీపీ పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తప్పుడు ప్రొసీడింగులు తెచ్చి శంకుస్థాపన చేశారని ఎమ్మెల్యే మాట్లాడడం సరైంది కాదన్నారు. పేదల కష్టాల తీర్చి, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మాజీ ఎమ్మెల్యే నిరంతరం శ్రమించారని కొనియాడారు. డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ ఆస్పత్రి మంజూరు చేయించి, శంకుస్థాపన చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సోషల్‌మీడియాలో వచ్చిన వాటికి తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్కెట్ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి పదవీ కాలం ముగియడంతో ఆయనతో పాటు మార్కెట్ డైరెక్టర్లను పూల మాల శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జయంతమ్మ, విజయేందర్‌రెడ్డి, శ్రావణి, యాదగిరి, కురుమూర్తి, ఆంజనేయులుయాదవ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

గ్రంథాలయం తెరుచుకునేదెప్పుడో?

అమరచింత: పట్టణంలో కొన్నేళ్లుగా గ్రంథాలయం మూత పడి ఉన్నా మున్సిపల్ అధికారులు, పాలక మండలి పట్టించుకోవడం లేదు. పట్టణంలో గ్రంథాలయ నిర్వహణ కోసం జెడ్పీ ఉన్నత పాఠశాలలోని గదిని కేటాయించినా.. నిర్వహణ భారంతో మూతపడింది. కనీసం దినపత్రికలు చదవాలని అనుకున్న వయోజనులు మూతపడిన గ్రంథాలయం ఎన్నడూ తెరుస్తారో అని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో అమరచింత గ్రామంగా ఉన్నప్పుడు కొంతమంది యువకులు స్వచ్ఛందంగా గ్రంథాలయం పునరుద్ధరణకు విరాళాలు సేకరించి ప్రతి నెల దినపత్రికలతో పాటు విజ్ఞానికి సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచారు. దాతల సహకారంతో కుర్చీలు, బెంచీలు ఏర్పాటు చేసి నెల సరి వీటిని నిర్వహించే వ్యక్తికి గౌరవ వేతనం ఇచ్చేవారు. ప్రస్తుతం దాతలు ముందుకు రాకపోవడంతో నిర్వహణ భారమై గ్రంథాలయం మూత పడింది. మున్సిపాలిటీగా మారిన తర్వాత గ్రంథాలయానికి పూర్వవైభవం వస్తుందని భావించినా ప్రజల ఆశలకు నిరాశే మిగిలింది. ప్రస్తుతం గ్రంథాలయానికి కేటాయించిన భవనం తలుపులకు వేసి ఉన్న తాళాలు పగిలిపోవడంతో భవనంలో వున్న ఫర్నీచర్‌కు రక్షణ కరువైంది. ఇప్పటికైనా మున్సిపాలిటీ పాలకవర్గం స్పందించి గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



అమరచింతలో నిరుపయోగంగా గ్రంథాలయ భవనం

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కొత్తకోట రూరల్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కొత్తకోట ఎంపీపీ గుంత మౌనిక మండలంలోని కనిమెట్టలో గల అయ్యప్ప క్షేత్రంలో శనివారం శివ మాలధారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివ మాలధారులు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎంపీపీ దంపతులు పాల్గొని మాలధారులకు బిక్ష (అన్నం) వడ్డించారు. అలాగే కొత్తకోట చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సుఖేశిని, కౌన్సిలర్ సంధ్య, ఆర్యవైశ్య మండల మహిళా అధ్యక్షురాలు కొండ స్వప్న, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, గాడీల ప్రశాంత్, భీంరెడ్డి, విశ్వేశ్వర్, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: పట్టణంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడంతో పాటు మొక్కలు నాటారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి, ఎంపీపీ బంగారుశ్రీను, జెడ్పీటీసీ శివరంజని, మాజీఎంపీపీ శ్రీధర్‌గౌడ్, విండో అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మార్కెట్‌చైర్మన్ ఎస్‌ఏ రాజు, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఉన్నారు.

పాన్‌గల్: కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్డు, అరటి పండ్లను, కస్తూర్బా విద్యాలయం బాలికలకు అరటిపండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌నాయక్, సుబ్బయ్యయాదవ్, గంధం లక్ష్మయ్య, తిరుపతయ్యనాయుడు, వెంకటయ్యనాయుడు, హలీమ్, విండో డైరెక్టర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్, వెంకటరమణ, సత్యం, పెద్ద అంజనేయులుగౌడు, రాఘవేందర్‌రెడ్డి, వెంకటేష్, శేఖర్, బాల్‌రెడ్డి, బుచ్చిబాబుగౌడు, చిన్న అంజనేయులుగౌడు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, కోటిరెడ్డి, తిరుపతియాదవ్, శివకుమార్, మన్యంనాయక్, బాల్‌రాజు, శరత్, మనీష్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి: కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్రామణమ్మ, చిన్నారెడ్డి, డేగ శేఖర్, కురుమయ్య, శివారెడ్డి, చిన్నకొండయ్య, మహేష్ పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో కల్వకుంట్ల చంద్రశేకర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా చేశారు. కార్యక్రమంలో ముంత మల్లయ్యయాదవ్, శివయాదవ్, కురుమయ్య పాల్గొన్నారు.

అమరచింత: కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజేందర్‌సింగ్ ఇంటి ఆవరణంలో కేక్ కట్‌చేసి సంబురాలను చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, ఎస్‌ఏ రాజు, నరసింహులు గౌడ్, బాలరాజ్, అబ్రహం, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు సందర్భంగా శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. అనంతరం మార్కెట్ చైర్మన్ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డ్‌లో రైతులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, లక్ష్మయ్య, కోళ్ల వెంకటేష్, గంధం పరంజ్యోతి, కంచ రవి, ఆవుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోట చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్



పాన్‌గల్‌లో..

ముగిసిన క్రీడాపోటీలు

కొల్లాపూర్: సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలు ముగిశాయి. మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీలు శనివారం రాత్రి ముగియడంతో విజేతలకు గిరిజన సంఘం నాయకులు బహుమతులు ప్రదానం చేశారు. ఉత్సవాల్లో భాగంగా నాయకులు పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట బైక్ ర్యాలీ చేపట్టారు. ఎంపీపీ బోజ్యానాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ సోమ్‌నాథ్‌నాయక్, హన్మంతునాయక్, గోపాల్ ఉన్నారు.